ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H. 143

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212. 74845

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	తపాలాద్వారా రు.పై.	తపాలాద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకి	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 - విజయవాడ - 10.

పంపుటి 14
సంచిక 139

విజయవాడ, నవంబర్ 21, 1973 బుధవారం

4 పేజీలు
16 పైసలు

ఆంధ్రజ్యోతి
పవిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం! వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

122785

రాష్ట్ర నాయకత్వంపై అధిష్ఠానవర్గం తుది ఘట్టం చర్చలు

'పారిశ్రామిక, వ్యవసాయక ఉత్పత్తులు పెంచాలి'

వ్యవసాయ, పశు వైద్యశాస్త్ర కళాశాలల రజతోత్సవ సభలో గవర్నర్ ఉద్బోధ

హైదరాబాద్, నవంబర్ 20—పారిశ్రామిక, వ్యవసాయక రంగాలలో ఉత్పత్తిని పెంచవలసిన అవసరంవుందని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ నిన్న నొక్కి చెప్పారు.

ఇక్కడ వ్యవసాయ, పశువైద్యశాస్త్ర కళాశాల రజతోత్సవ సభలకు అధ్యక్షత వహిస్తూ శ్రీ దేశాయ్ పైవిధంగా చెప్పారు.

వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులలో అభివృద్ధి చేయడంలోను, ఉత్పత్తిని పెంచడంలో రైతులకు మార్గదర్శకులుగా వుండడంలోను వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల పైన గొప్ప బాధ్యత వున్నదని శ్రీ దేశాయ్ అన్నారు.

ఆధునిక పద్ధతులు అంటే పశ్చిమ రాష్ట్రాల పద్ధతులే లేక అమెరికన్ పద్ధతులో కానక్కరలేదు. మన సంస్కృతిని, సంప్రదాయాలను, ఆధునిక యాంత్రీకరణ పద్ధతులతో చక్కటి సమన్వయం సమకూర్చుకోవాలని ఆయన అన్నారు.

అమెరికా, రష్యాలలో భారీ ట్రాక్టర్ల వాడకం ఉపయోగంగా వుండవచ్చు. కాని చిన్న చిన్న కమతాలుగా చీలివున్న భారతీయ వ్యవసాయ భూములలో వేద్యానికి ట్రాక్టర్ల వినియోగం తక్కువ అన్నారు.

విశ్వవిద్యాలయ విద్యార్థులు సన్నకారు రైతుకు తోడ్పడాలని, అటను తన అదాయాన్ని పెంచుకొనేందుకు కోళ్ళ పెంపకం గొర్రెల పెంపకంలో అతనికి తర్ఫీదు ఇవ్వాలని ఆయన అన్నారు.

యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్సిలర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ నూరి భగవంతం ప్రారంభోపన్యాసమిస్తూ, కడచిన పాతికేండ్లలో వ్యవసాయ, పశువైద్య శాస్త్ర విభాగాలకు విదేశాలనుంచి చెప్పుకోదగినంత సహాయం అందినదని అన్నారు.

నైన్స్-టెక్నాలజీల అభివృద్ధి గురించి ఆయన నమిక్షిస్తూ, ఇప్పటివరకు ప్రపంచంలో 320 వేల మెగాటన్నుల అణ్వస్త్రాలు ఉత్పత్తి అయినవని, మొత్తం మానవాళిని పెక్కుసార్లు వధించడానికి ఇవి చాలునని అన్నాడు. కాగా ధాన్యం ఉత్పత్తి ఏడాదికి తలఒక్కింటికి 15 కిలోగ్రాములు మాత్రమే వున్నదని అన్నారు. శాస్త్రాభివృద్ధిమనఅవసరాలు తీర్చేదిగా వుండాలని శ్రీ భగవంతం అన్నారు.

అంతకుముందు ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. పాయ్ స్వాగతోపన్యాసమిస్తూ, రెండు కళాశాలల చరిత్రను పేర్కొన్నారు.

ఈ రెండు కళాశాలలలో టాంజానియా, సూడాన్, అప్ఘనిస్తాన్, సోమాలి, తదితర పెక్కు ఆఫ్రికన్ దేశాల విద్యార్థులు చదువుతున్నారు.

ఉత్సవాలు జయప్రదం కావాలని రాష్ట్రపతినుంచి, ప్రధానినుంచి సందేశాలు వచ్చాయి.

దేశాన్ని సైన్సులో, టెక్నాలజీలో, ఆర్థిక రంగంలో స్వయంపోషకం చేసుకోవాలని, భారతదేశ సంస్కృతీ సంప్రదాయాన్ని దృష్టిలో వుంచుకుని ఈ ప్రగతి సాధించాలని శ్రీ భగవంతం ఉద్బోధించారు.

నేడే పంజాబ్ మంత్రివర్గం పునర్నిర్మాణం

చండీఘర్, నవంబరు 20—పంజాబ్ మంత్రివర్గాన్ని రేపు సాయంత్రం మూడు గంటలకు విస్తరింపజేస్తారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

ప్రస్తుతం మంత్రివర్గంలో ఏడ్గురు సభ్యులు వున్నారు.

అయితే, ప్రస్తుతం వున్న మంత్రులందరు రాజీనామాలు తనకు సమర్పించినట్లు అయన ప్రకటించారు.

"మంత్రివర్గం విస్తరణకై నాతో సహకరించే నిమిత్తం" రాజీనామాలు చేసినట్లు శ్రీ జైల్‌సింగ్ తెలియజేశారు.

నూతన మంత్రివర్గంలో 16 లేక 17 మంది కంటె సభ్యులు వుండరని అన్నారు.

విద్యుచ్ఛక్తి కొరత దీర్ఘకాలం కొనసాగే సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 20—నూతన ప్రణాళిక కాలంలో విద్యుత్ రంగంలో అనేక స్వల్పకాల నిర్ణయాలు చేయడంవల్ల విద్యుచ్ఛక్తి కొరత దీర్ఘకాలం వుంటుందని ప్రణాళికా సంఘంలోని విద్యుచ్ఛక్తి నిపుణులు తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి కొరత అయిదవ ప్రణాళిక కాలం అంతా వుంటుంది. 1984 వరకు కొనసాగవచ్చునని చెప్పారు.

వచ్చే 16 సంవత్సరాలకు దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయం గురించి ఇందనం విధాన నిర్ణయ సంఘం తెలియజేసినట్లు ప్రణాళికా సంఘం సన్నిహిత వర్గాలు తెలియజేశాయి.

ఈ సంఘం తుది నివేదిక వచ్చే నెల నాటికి సిద్ధమౌతుందని ఆ వర్గాలు తెలియజేశాయి

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సంపాదకం, పరిశోధన సమన్వయ పరచడానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేసే విషయం ఆ సంఘం పరిశీలనలో వుంది. ఈ ప్రతిపాదనను అయిదు సంవత్సరాలక్రితం ఉత్పత్తి వ్యవహారాల జాతీయమండలి చేసింది.

పాత కాంగ్రెస్ మహాసభ వాయిదా

లక్నో, నవంబర్ 20— ఇక్కడ డిసెంబర్ ఒకటి, రెండు తేదీలలో జరుగవలసిన అఖిలభారత పాత కాంగ్రెస్ మహాసభ వాయిదాపడినట్లు యు. పి. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యిమామ్ హసన్ తెలిపారు.

శ్రీ నరసింహారావు ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 20— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్యపై తుది ఘట్టం చర్చలలో పాల్గొనే నిమిత్తం మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ఇక్కడి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

మాజీ ఆంధ్ర పేర్వాటువాద నాయకులలో కొందరిని కూడా ఒకటి, రెండురోజులలో ఢిల్లీ పిలవవచ్చునని భావిస్తున్నారు.

రాష్ట్ర నాయకత్వంపై కాంగ్రెసు పార్టీలోని వివిధ వర్గాల నాయకులమధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడానికి ఇక్కడ దాదాపు అయిదురోజులపాటు చర్చలు జరిపిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి శ్రీ కే. బ్రహ్మానందరెడ్డి నిన్ననే ఢిల్లీ వెళ్ళారు. అయన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని, రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై తన అంచనాను ఏర్పరచనున్నారు.

ఇక్కడ పరస్పరం చర్చలు జరుపుకొన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ నరసింహారావుల అనుచరులు తమ అభిలాషానికి వ్యతిరేకంగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం పార్టీ నాయకుడుగా ఎవరినీ తమమీద రుద్దబోదని ఆశిస్తున్నారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పి. జనిరెడ్డి పార్టీ నాయకత్వం సమస్యపై సమితి వైఖరిని నిన్న పునరుద్ఘాటించారు.

శ్రీ నరసింహారావు పార్టీ నాయకుడుగా కొనసాగడాన్ని సమితి వ్యతిరేకిస్తున్నదని, కొత్త నాయకుని నిర్ణయించే బాధ్యతను ప్రధానికి విడిచిపెట్టడమే తమ అశయమని శ్రీ జనిరెడ్డి విశదం చేశారు.

పార్టీ నాయకత్వాన్ని అశిస్తున్న అభ్యర్థులలో ఒకరిని తాము వ్యతిరేకించడంగాని, మరొకరిని బలపరచడంగాని జరగలేదని అయన అన్నారు.

పార్టీ నాయకత్వానికి ఎవరి పేరైనా సూచించి, తమ అభిప్రాయాన్ని కోరినప్పుడు తాము దాన్నిగురించి పరిశీలించగలమని శ్రీ జనిరెడ్డి తెలియజేశారు.

రాష్ట్ర నాయకత్వంపై కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఈ వారాంతంలోగానే నిర్ణయాన్ని తీసికొనగలదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ అధిపతి శ్రీ లియొనిడ్ బ్రెజ్నెవ్ న్యూఢిల్లీ రాకముందే రాష్ట్ర నాయకులతో తుది చర్చలు జరపడంద్వారా పార్టీ నాయకత్వంపై ఏకాభిప్రాయాన్ని సాధించడానికి అధిష్ఠానవర్గం ప్రయత్నించగలదని భావిస్తున్నారు.

"అవసరమైతే విమాన సర్వీసుల నిలుపుదల"

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 20— ఉద్యోగుల అందోళనవల్ల ప్రయాణీకుల భద్రతకు హాని కలుగుతుందనుకుంటే ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానాల రాకపోకలన్నిటిని నిలుపుదల చేయడానికి ప్రభుత్వం వెనుకాడబోదు.

రాజ్యసభలో శ్రీ ఎమ్. కె. మెహతా. మరి 18 మంది కలిసి తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబు చెబుతూ పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ ఈ విషయం ప్రకటించారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సర్వీసుల నిర్వహణ నవంబర్ 12 నుంచి మామూలుగా లేదని, పరిస్థితి మెరుగు కావడానికి బదులు మరింత క్షీణించిందని ఆయన చెప్పారు.

మొత్తం జాతి ప్రయోజనాలదృష్ట్యా, కొత్త షిఫ్ట్ పద్ధతిపై తమ ఆందోళన గురించి ఉద్యోగులు పునఃపరిశీలించుకొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆలస్యంగా అయినా ఉద్యోగులు ప్రయాణీకులకు కలుగుతున్న అసౌకర్యాలను గుర్తించగలరన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

"విమానం ఛార్జీలకు డబ్బు లేదని ఇంట్లో కూర్చుంటే ఎలాగండీ? అప్పోసొప్పోచేసి మీరుకూడా ఢిల్లీ ఒకసారి వెళ్ళిరండి."

'ప్రధాని జీవితంలో ఒక సంవత్సరం'

శ్రీమతి గాంధికి గ్రంథం బహూకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 20—గత సంవత్సరంలో దేశం ఎదుర్కొన్న వివిధ సంక్షోభాలను ప్రధాని శ్రీమతి గాంధి ఎలా పరిష్కరించిందీ తెలియజేసే "ప్రధాని జీవితంలో ఒక సంవత్సరం" అన్న 130 పేజీల గ్రంథాన్ని రచయిత శ్రీ ఎం. ఎ. నాయుడు నేడిక్కడ ప్రధానికి బహూకరించారు. శ్రీ నాయుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్టు.

'వచ్చే తరంలో దారిద్ర్యం, అసమానతల నిర్మూలన'

అందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు సోవియెట్ విలేకరుల సమావేశంలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 20— వచ్చేతరంలో దారిద్ర్యం, అసమానతలను తొలగించేందుకుగాను పథకబద్ధమైన, ఒడుదుడుకులు లేని అభివృద్ధిని సత్వరమే సాధించడానికి తన ప్రభుత్వం కృషిచేయగలదని ప్రధాని ఇందిర నేడు ఉద్ఘాటించారు.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ వచ్చే వారం ఇండియాలో పర్యటించనున్న సందర్భంలో ఇక్కడకు వచ్చిన సోవియెట్ విలేకరుల బృందంతో మాట్లాడుతూ ఆమె అలా అన్నారు.

కొలది నెలలో ప్రారంభంకాగల అయిదవ ప్రణాళిక ప్రధానలక్ష్యం "మా దేశంలో నిరుపేదల అవసరాలను తీర్చడం. పారిశ్రామిక, వ్యవసాయ శక్తి సామర్థ్యాలను పటిష్ఠం చేయడ"మేనని వివరించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వివిధ రంగాలలో సాధించిన విజయాల గురించి ప్రస్తావించారు.

దేశం ఆర్థికంగా పటిష్ఠంకావడానికి, కాలదోషం పట్టిన స్థాయి నుంచి ఆధునికం చేయడానికి ప్రణాళికలు సాధనమని ఆమె అన్నారు.

పందవర్ష ప్రణాళికల క్రింద వ్యవసాయోత్పత్తులు రెట్టింపుకు పైగా పెరిగినాయి. ఈ సంవత్సరం 11 కోట్ల 50 లక్షల టన్నులు వుండగలదని అంచనా వేస్తున్నట్టు ఆమె వివరించారు.

దేశంలో పారిశ్రామికోత్పత్తులు మూడింతలు పెరిగినాయని ప్రధాని అన్నారు.

"ఈ రోజు మేము స్వయంగా రైళ్ళు, కార్లు, విమానాలు, ఓడలు, ఎలెక్ట్రికల్ టర్బయిన్స్, భారీ యంత్రాలను కూడా నిర్మించుకొంటున్నాము. అయితే, ఇదేమి చాలదు. ఎంత సాధించినా మాదేశం ఇంకా వర్ధమాన దేశంగానే వుంది"ని ప్రధాని ఇందిర పేర్కొన్నారు.

విద్యారంగంలో అత్యద్భుతమైన అభివృద్ధి కలదని, సుమారు ఎనిమిది కోట్ల మంది పిల్లలు పాఠశాలలకు వెడుతున్నారని అన్నారు.

సోవియెట్ బృందం ఢిల్లీ రాక

బ్రెజ్నెవ్ చర్చలకు సన్నాహాలుచేసే నిమిత్తం

న్యూఢిల్లీ, నవంబరు 20— సోవియెట్ నాయకుడు బ్రెజ్నెవ్ భారత నాయకులతో ఇక్కడ జరపనున్న చర్చలకు సన్నాహాలు చేసే నిమిత్తం సోవియెట్ ఉన్నతాధికార ప్రతినిధివర్గం నేడిక్కడకు వచ్చింది. ఈ ప్రతినిధివర్గానికి ఉప ప్రధాని, సోవియెట్ ప్లానింగ్ సంస్థ అధ్యక్షులు నికొలై బైబకోవ్ నాయకత్వం వహిస్తున్నారు.

ఢిల్లీ విమానాశ్రయంవద్ద వీరికి ఘన స్వాగతం లభించింది. ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్, పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ దాదువా, విదేశాంగశాఖ స్టేట్‌మంత్రి శ్రీ సురేందర్‌పాల్‌సింగ్, విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, ప్రధాని కార్యదర్శి శ్రీ హక్సార్ ప్రభృతులు సోవియెట్ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు.

ప్రతినిధివర్గం ఢిల్లీలో పరస్పర ప్రయోజనదాయకమైన అంశాలపై చర్చలు జరుపుతారని బైబకోవ్ విలేకరులతో చెప్పారు.

సోవియెట్ నాయకులు శ్రీ ధార్‌తోను, శ్రీ దాదువాతోను, ఇతర మంత్రులతోను చర్చలు జరుపుతారు.

ఉభయ దేశాల మధ్య సహకారంగురించి చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది.

ఈ ప్రతినిధివర్గంలోవాటు సుమారు 12 మంది నిపుణులు, సలహాదారులు వచ్చారు.

'ప్రభుత్వాన్ని కొనసాగిస్తాను'

లోన్‌నోల్ ప్రకటన

నాంఫెన్, నవంబర్ 20— కంబోడియన్ ప్రెసిడెంట్ లోన్‌నోల్ నేడు దేశప్రజలనుద్దేశించి ఒక ప్రకటనచేస్తూ, తాను ప్రభుత్వాన్ని కొనసాగించడానికే నిర్ణయించుకొన్నానని అన్నాడు. సోమవారం నాడు అధ్యక్ష ప్రాసాదంపై బాంబువేసిన వ్యక్తి ఉత్తర వియత్నాం తైనాతి అయి వుంటాడని అదున అరోపించారు.

దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌కు పెట్రోల్ సప్లయి నిల్పివేత

అడీస్‌అబాబా సభ నిర్ణయం

అడీస్‌అబాబా, నవంబర్ 20— దక్షిణాఫ్రికా, పోర్చుగల్ దేశాలకు పెట్రోలియం సప్లయిలను పూర్తిగా నిల్పివేయాలని 42 దేశాల ఆఫ్రికన్ సమైక్యతా సంస్థ నేడు పెట్రోల్ ఉత్పత్తి చేసే అరబ్ దేశాలకు విజ్ఞప్తి చేసింది.

అధికారి ప్రకటన

వియన్నా, నవంబర్ 20— నిన్న సమావేశమైన అరబ్ పెట్రోలియం ఎగుమతుల అంశాలు తొమ్మిది కామన్ మార్కెట్ దేశాలలో ఎనిమిదింటికి వర్తిస్తుందని యూరప్‌లో ఇతరచోట్ల అమలు జరగదని ఒక అరబ్ ఉన్నతాధికారి చెప్పారు.

స్వయం ఉపాధి కల్పన పథకాలకు ఋణాలు

జాతీయమైన బ్యాంకులు వడ్డీరేటు తగ్గించవచ్చునని శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 20— స్వయం ఉపాధికల్పన పథకాలకు ఇచ్చిన ఋణాలపై వడ్డీ రేటును ప్రభుత్వరంగంలోని బ్యాంకులు తగ్గిస్తాయని కేంద్ర ఆర్థిక శాఖమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడుసూచనప్రాయంగా చెప్పారు.

వర్తకులు నెలకొల్పే చౌరవను పెంపొందించేందుకు యువ వారిశ్రామిక వేత్తల జాతీయసంస్థ ప్రభుత్వరంగంలోని బ్యాంకులు రూపొందించిన సంయుక్త పథకం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడుతూ శ్రీ చవాన్ ఈ విషయం చెప్పారు.

వాణిజ్య బ్యాంకులు ఎక్కువ వడ్డీ రేటు వసూలుచేయటం వంటి సమస్యలను గురించి ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల ప్రధానాధికారులతో తాను ఇటీవల చర్చలు జరిపానని ఆర్థిక మంత్రి చెప్పారు.

ఈ అంశాలు స్వయం ఉపాధికల్పన పథకాల పెరుగుదలకు అడ్డంకిగా వుండలేవని ఆ అధికారులు తనకు హామీ ఇచ్చినట్టు శ్రీ చవాన్ చెప్పారు.

అందువల్ల, స్వయం ఉపాధికల్పన పథకాలన్నింటికి వడ్డీ రేటు, లాభాలు సాధ్యమైనంతవరకు హేతుబద్ధంగా వుంటాయని తెలియజేయడానికి తనకు ఆనందంగా వుందన్నారు.

విద్యావంతులలో నిరుద్యోగాన్ని తొలగించడానికి స్వయం ఉపాధి కల్పన సరియైన విధానమని అయన చెప్పారు.

సంయుక్త పథకం క్రింద గత సంవత్సరం అమలుపరిచిన 105 ప్రాజెక్టులు అమలుజరుగుతాయన్న ఆశాభావాన్ని ఆర్థిక మంత్రి వెలిబుచ్చారు. మార్కెటింగ్ సర్వీసులకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆ పథకాలు ప్రారంభించదలచిన వారిని అయన కోరారు. తగిన మార్కెటింగ్ సౌకర్యాలు లేకుండా చిన్న పరిశ్రమలు అభివృద్ధి చెందవని అయన అన్నారు.

యువ పారిశ్రామికవేత్తల జాతీయ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. హిమత్‌సింగ్ మాట్లాడుతూ, సంయుక్త పథకంక్రింద ప్రారంభించిన 100 ప్రాజెక్టులు, ప్రధాని శ్రీమతి గాంధి జన్మదిన కానుక అని వర్ణించారు.

1974 లో 10 కోట్ల పెట్టుబడితో 500 కొత్త పరిశ్రమలు ప్రారంభించాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. ఈ సంస్థ ప్రస్తుతం తూర్పు రాష్ట్రాలలోపని చేయడం ప్రారంభిస్తుందని అధ్యక్షుడు చెప్పారు.

శ్రీమతి ఇందిరకు లోకసభ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబర్ 20— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి నిన్నటితో 55 సంవత్సరాలు నిండాయి. ఆమె 56 వ జన్మదినోత్సవం సందర్భంగా లోకసభ నేడు స్పీకర్ శ్రీ థిల్లాన్‌తోపాటు ఆమెకు శుభాకాంక్షలు అందజేసింది.

అరవిందాశ్రమంలో మాత భౌతికకాయానికి అంత్యక్రియలు

పాండిచ్చేరి, నవంబర్ 20— కడచిన శనివారంనాడు మరణించిన అరవిందాశ్రమం మాత భౌతిక కాయానికి నేటి ఉదయం అరవిందాశ్రమంలో అంత్యక్రియలు జరిగాయి.

మాత భౌతిక శరీరాన్ని చెల్లాచెదురు పద్మంలో పుష్పాలు, చెండు అంచులు కలిసి రోజ్‌వుడ్ పేటికలో పుంచి ధ్యానమందిరం నుంచి నేటి ఉదయం 8-30 గంటలకు తీసికొని వెళ్ళారు.

శ్రీ అరవిందుని సమాధికి కొద్దిగా ఎగువన మాత భౌతిక కాయాన్ని అనమం చేశారు.

పాండిచ్చేరి ప్రభుత్వం తరుపున ప్రజల తరపున పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ కె. రామచంద్రన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రమౌళి మాత భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలు వుంచారు.

మౌనంగా జరిగిన అంతిమయాత్రలో ఆశ్రమవాసులు అధికంగా పాల్గొన్నారు.

పాండిచ్చేరి ప్రభుత్వం మాత పట్ల గౌరవసూచకంగా నేడు సెలవును ప్రకటించింది.

విదేశీ పెట్రోల్ కంపెనీల నిర్ణయంపై పరిశీలన

లోకసభలో వివిధ పక్షాల సభ్యుల విమర్శల అనంతరం ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 20—ఇండియాకు క్రూడ్ దిగుమతులలో కోత వుండబోదని క్రూడ్ పెట్రోల్ సప్లయిచేసే దేశాలు హామీ ఇచ్చిన దరిమిలాకూడా ఉత్పత్తిని కోత కోయాలని దేశంలోని విదేశీ పెట్రోలియం కంపెనీలు తీసుకున్న నిర్ణయం కాంట్రాక్టు నిబంధనలను ఉల్లంఘించడమా కాదా అన్న విషయం పరిశీలించేందుకు ప్రభుత్వం నేడు అంగీకరించింది. నేడు లోకసభలో వివిధ పక్షాలనుంచి ఒత్తిడికి ప్రభుత్వం ఈ విషయంపై లొంగవలసి వచ్చింది.

స్పీకర్ కూడా సభ్యుల అభిప్రాయాలతో పాలుపంచుకొంటూ, ఈ విషయమై మరింత సమాచారం సేకరించి, వివరమైన ప్రకటన చేయవలసిందిగా పెట్రోలియం శాఖ సహాయ మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్‌ను అదేశించారు.

ఈ ప్రకటన వెలువడిన తరువాత సమస్యపై అరగంట చర్చకు అనుమతించగలనని స్పీకర్ చెప్పారు.

కాల్టెక్స్ కంపెనీ శుద్ధి కర్మాగారానికి క్రూడ్ సప్లయిచేస్తున్న ఇరాన్ క్రూడ్ సరఫరాలో కోతపెట్టకపోయినప్పటికీ ఇతర కంపెనీలతో కలసి ఉత్పత్తిని తగ్గించడానికి కాల్టెక్స్ నిర్ణయించడంవల్ల కొత్త పరిస్థితి ఏర్పడింది. దానిపై సభ్యుల ప్రశ్నల వర్షం కురిపించగా అప్పుడు పరిశీలనకు ప్రభుత్వం అంగీకరించింది.

ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధంగా కాల్టెక్స్ కంపెనీ క్రూడ్ పెట్రోల్‌ను ఇతరచోట్లకు మళ్ళించడానికి ప్రయత్నిస్తున్నదని పెక్కుమంది సభ్యులు నొక్కి చెప్పారు.

ఇండియాలోని శుద్ధి కార్మాగారాల సప్లాలను అంతరాదేయ స్థాయికి తగ్గించడం సాధ్యమా అన్న విషయం పరిశీలించగలమని మంత్రి శ్రీ ఖాన్ హామీ ఇచ్చారు ఇండియాలో సప్లాలు కొరతం కలవని దాని విలువ రు. 40 కోటు అని తెలిపారు.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

మెయిన్ జంక్షన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం * 110, సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్

ప్రభుత్వంచే గుర్తించబడిన

ఈ దిగువ కోర్సులకు/ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా/స్వయముగా/శిక్షణ పొందుటకు ప్రవేశములకలవు. అప్లికేషన్ ఫారములోసహా ప్రాస్పెక్టస్ ఖరీదు రు. 2. M. O. ద్వారా రు. 2-50.

1 A. M. I. E. — స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S I. (ఏరునాటికల్):— పార్టు I, II, & III
4. A.M.I.I.Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)

ఈ పైకోర్సులన్ని B. E. డిగ్రీకి సమానము.

6. A.M.I.A.E. (ఆటోమొబైల్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B
7. L.C.E., L M.E., L.E.E. & L.E.C.E.:— (ఎస్ట్రన్స్ & ఫైనల్)
8. A.M.I.M.I. (మోటార్):— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning (పూర్తిగా ప్రాక్టికల్స్‌తో)

ప్రవేశ అర్హత:— మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి.యస్‌సి., ఇంజినీరింగ్ డిప్లొమా. మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు.

సౌకర్యములు:— లైబ్రరీ, లేబరటరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి, బాలికలకు, పద్మాలు తరగతులకు స్కూలర్ షిప్పులు.

ఆఫీసు వేళలు :— 8 A M TO 1 P. M. & 5 P. M. TO 8 P. M.

Y. S. RAO, B.Sc. (Engg). F.I.E., A.F.I.I. సూపరింటెండెంట్ ఇంజినీర్ (Retd.) (ప్రిన్సిపాల్) (విశాఖపట్నం) * B. N. REDDY, B.E., M.I.E. చీఫ్ ఇంజినీర్ (Retd.) (ప్రిన్సిపాల్) (సికింద్రాబాద్)

ప్రవేశమునకు చివరిరోజు 7-12-73

ఈజిప్టు, ఇజ్రాయెల్ మధ్య యుద్ధ ఖైదీల మార్పిడి

రేపటికి పూర్తికాగలదని కయిరో రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి వెల్లడి

కయిరో, నవంబర్ 20— ఈజిప్టు, ఇజ్రాయెల్ మధ్య యుద్ధ ఖైదీల మార్పిడి వచ్చే గురువారంనాటికి పూర్తికాగలదని రెడ్‌క్రాస్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

నిన్న ఇజ్రాయెల్‌నుంచి 1592 మంది ఈజిప్టు యుద్ధ ఖైదీలను ఇక్కడకు తీసుకు వచ్చారు. దీనితో ఇంతవరకు ఇక్కడకు తరలించబడిన యుద్ధ ఖైదీల సంఖ్య 6072 అయింది.

ఈజిప్టు నిర్బంధంలోవున్న 247 మంది ఇజ్రాయెల్ ఖైదీలలో 182 మంది స్వదేశం చేరారని అయన చెప్పారు.

స్వల్పమైన అంశాలలో ఈజిప్టు, ఇజ్రాయెల్ మధ్య సహకారం సాధ్యమేనని ఇజ్రాయెల్ సైనికాధికారులు చెప్పారు.

మూడో కాల్పమీద ఇజ్రాయెల్ కాల్పవిరమణ నిర్మించినందుకు నిరసన తెలపాలని ఈజిప్టు సమితిలోని తమ బృందాన్ని ఆదేశించింది.

ఇది ఇలావుండగా నిన్న సమావేశమైన ఈజిప్టు, ఇజ్రాయెల్ అధికారులు తిరిగి గురువారంనాడు సమావేశం కావాలని నిర్ణయించారు.

జపాన్‌కు అలిమేటం

అరబ్ పెట్రోల్ సరఫరాలు పొందడానికి జపాన్, ఇజ్రాయెల్‌తో సంబంధాలను విచ్ఛిన్నం చేసుకొనాలని పేర్కొంటూ, ఈ విషయంపై నవంబర్ 24 వ తేదీలోగా ఒక నిర్ణయం గైకొనాలని బాదీఅరేబియా అల్టిమేటం ఇచ్చింది.

పైలట్స్ సంఘంతో ఒప్పందం రద్దుకు నోటీస్

న్యూఢిల్లీ, నవంబర్ 20— భారత కమర్షియల్ పైలట్స్ సంఘంతో గల ఒప్పందాన్ని రద్దు చేసుకొనడానికి ఇండియన్ ఎయిర్‌లైన్స్ యాజమాన్యం వారు నోటీస్ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ ఒప్పందాన్ని 1969 ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు సంవత్సరాలపాటు అమలులో వుండేట్టు అప్పట్లో కుదుర్చుకొన్నారు.

అయితే నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన తరువాత కూడా కొత్త ఒప్పందం చేసుకొనడానికి ప్రయత్నాలు చేస్తూ అమలును కొనసాగిస్తున్నారు అయితే దీనిని రద్దు చేయడానికి ఎవరికియినా స్వేచ్ఛ వున్నది.

1973 నవంబర్ 21 బుధవారం	1973 నవంబర్ 22 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక బు॥ ద్వాదశి: రా॥ 11-00 హస్త: ఉ॥ 11-43 వర్జ్యం: రా॥ 7-50 నుంచి 9-28 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక బు॥ త్రయోదశి: రా॥ 10-46 చిత్త: మ॥ 12-06 వర్జ్యం: సా॥ 5-54 నుంచి 7-33 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పెట్రోల్ రేషనింగ్

పెట్రోల్‌పై ఈనెల ఆరంభంలో ఎక్సయిజ్ సుంకాన్ని పెంచుతూ, ఇందువల్ల దాని వాడకం తగ్గగలదని ప్రభుత్వం ఆశించింది. పెట్రోల్ వాడకాన్ని తగ్గించడమే ప్రభుత్వాశయమైతే, ధరను విపరీత ప్రమాణంలో పెంచడంకంటె, రేషనింగ్ ప్రవేశపెట్టడం మరింత సమర్థమైన చర్యకాదా అని కొందరు సందేహం వెలిబుచ్చగా, ప్రస్తుతానికి అది అక్కరలేదని, అది చిక్కులతో కూడిన పని అని ప్రభుత్వం సమాధానం చెప్పింది. పైగా, పెట్రోల్‌పై ఎక్సయిజ్ సుంకాన్ని పెంచడం ప్రభుత్వాదాయాన్ని పెంచుకొనడానికేనని ఆర్థిక మంత్రి ప్రకటించారు కూడా.

అయితే, ఇప్పుడు రేషనింగ్ ప్రవేశపెట్టాలన్న ఆలోచన ప్రభుత్వానికి కలిగినట్టు కనిపిస్తున్నది. అందువల్లనే పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ బరూవా రాష్ట్రప్రభుత్వాలకు లేఖ వ్రాస్తూ, ఏ క్షణంలోనైనా పెట్రోలుకు రేషనింగ్ ప్రవేశపెట్టడానికి సర్వసన్నాహాలు చేయవలసిందిగా హెచ్చరించారు. ఇదే నిజమైతే, వినియోగదారులు హెచ్చు ధరకు పెట్రోలును కొనుగోలు చేయవలసి రావడమే కాక, రేషనింగ్‌వల్ల కలగగల అసౌకర్యాలన్నింటికి గురికాక తప్పదు.

అటు ప్రభుత్వంకూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొవలసి వస్తుంది. ఉదాహరణకు—ప్రతినెల కోట్లకొలది రూపాయలను ముద్రించవలసి వుంటుంది. కాగితానికి అసలే కరువుగా వున్న సమయంలో ఇది చాలా కష్టమైనపనే. ఇంతేకాక పంపిణీకి తగిన నిర్వహణ యంత్రాంగాన్ని నెలకొల్పుకోవలసి వుంటుంది. ఇందుకు కాగల వ్యయాన్ని తట్టుకొనడానికి కొత్త పన్నులను విధించినా ఆశ్చర్యం లేదు.

పెట్రోల్ వాడకంలో పొదుపు ఆవశ్యకత మన దేశానికి మాత్రమే ఉత్పన్నమైనట్టిది కాదనుకోండి. ప్రపంచంలో పెక్కు దేశాలు, ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధి అయిన అమెరికా, జపాన్, ఇంగ్లండ్, యూరోపియన్ దేశాలన్నీ పెట్రోల్ కొరత ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇందుకు ఏకైక కారణం ఇటీవల పశ్చిమాసియా యుద్ధ సందర్భంలో అరబ్ దేశాలు ఇజ్రాయెల్‌ను సమర్థిస్తున్నవనే కారణాన పాశ్చాత్య దేశాలపై కక్షకొద్దీ క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిని తగ్గించివేయడానికి, సరఫరాపై కోతను విధించడానికి నిశ్చయించడం.

జపాన్, యూరోపియన్ దేశాలు తమకు కావలసిన క్రూడ్ ఆయిల్‌లో సూటికి 80 వంతుల మేరకు అరబ్ దేశాలపై ఆధారపడి వున్నాయి. ఇంతగా కాదుగాని, అమెరికా కూడా ఎంతో కొంతమేరకు అరబ్ దేశాలపై ఆధారపడి వున్నది. ఇప్పుడు అరబ్ దేశాలు పశ్చిమాసియా యుద్ధంలో ఒక ఆయుధంగా క్రూడ్ ఆయిల్‌ను ఉపయోగించనారంభించడంతో, ధరహెచ్చింపు, సరఫరా తగ్గింపు—రెండింటిని వివిధ దేశాలు ఒకేసారిగా ఎదుర్కొవలసి వస్తున్నది. పరిస్థితి తమకు మరింత ప్రతికూలంగా పరిణమించకుండా జపాన్, యూరోపియన్ కామన్ మార్కెట్ దేశాలు పశ్చిమాసియాలో అరబ్‌ల వాదాన్ని సమర్థించడానికి నిశ్చయించుకున్నాయి కూడా.

అదృష్టవశాత్తు మన పశ్చిమాసియా విధానం తమకు అనుకూలంగా వుండడంచేత అరబ్ దేశాలు మన దేశానికి క్రూడ్ ఆయిల్ సరఫరాలపై అంతగా ఆంక్షలు పెట్టడంలేదు. అయినా, ఎంతో కొంత కొరత తప్పదు; పైగా నిరుటికంటె రెండున్నర రెట్ల విదేశీ మారకపు ద్రవ్యాన్ని వెచ్చించి క్రూడ్ ఆయిల్‌ను మనం ఈ ఏడాది దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. పోను పోను ఈ దిగుమతుల బిల్లు మరింతగా పెరుగుతుంది.

ఇందువల్ల పెట్రోల్ వాడకాన్ని తగ్గించుకొనడం తప్పనిసరి. ఇంతేకాదు. మన ఎరువుల ఫ్యాక్టరీలకు నాఫ్తా కావాలి. ఇందుకోసం పెట్రోల్ ఉత్పత్తిని తగ్గించి ఆ విధంగా అదా చేసిన క్రూడ్ ఆయిల్‌ను నాఫ్తా ఉత్పత్తికి వినియోగించాలి. లేకపోతే మన వ్యవసాయోత్పత్తులకు దెబ్బతప్పదు.

పోతే, పెట్రోల్ రేషనింగ్‌ను ప్రవేశపెడితే, దాన్ని సమర్థంగా, అపకతవకలకు అవకాశం లేకుండా, ప్రజాజీవితానికి పెద్దగా అపకారం జరగకుండా నిర్వహించాలి. దీర్ఘకాలిక దృష్టితో చూస్తే, ఈ సమస్య పోయిన పొడుగున మనకు వుండేదే. పైగా ఘన అవసరాలుకూడా శీఘ్రగతిని పెరిగిపోతున్నాయి. అందువల్ల దేశంలో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తినిపెంచడానికి చర్యలు గైకొనాలి. దిగుమతులపై ఆధారపడవలసిన అవసరాన్ని గణనీయంగా తగ్గించుకొనవిదే ముమ్ముందు మనం మరింత తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనక తప్పదు.

నాస్తికురాలు కాని శ్రీమతి గాంధి

న్యూఢిల్లీ, నవంబర్ 19— జవహర్‌లాల్ నెహ్రూవలె ప్రధాని శ్రీమతి గాంధి భగవంతునిలో విశ్వాసం లేని వ్యక్తి కావని ఇలాసేన్ వ్రాసిన "శ్రీమతి గాంధి జీవిత చరిత్ర" గ్రంథాన్ని బట్టి తెలుస్తున్నది.

శ్రీమతి గాంధి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పుస్తకాన్ని నేడు విడుదలచేశారు.

"ఏ ఒక్క మతంలోను శ్రీమతి గాంధికి విశ్వాసం లేదు. కాని ఆమె నాస్తికురాలు కాదు. ఒక అద్భుతశక్తి అందరిని నడుపుతున్నదన్న హిందూమత విశ్వాసంలో ఆమెకు నమ్మకం వున్నది" అని ఇలాసేన్ ఆ పుస్తకంలో పేర్కొన్నారు.

చెరకు ఉత్పత్తిదారుల జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, నవంబరు 20 — చెరకుకు తగిన ధరను నిర్ణయించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను పత్తిడి చేసే నిమిత్తం డిసెంబరు మూడవ తేదీన ఇక్కడ జాతీయ స్థాయిలో సదస్సు జరుగుతుంది.

కిల్లీ కొట్టుగా మారిన టాక్సీ

కొట్టాయం, నవంబర్ 19— స్థానిక టాక్సీ డ్రయివరు తెల్లవారేసరికి టాక్సీని కిల్లికొట్టుగా మార్చి, కిల్లీ దుకాణందారుగా మారాడు. పెట్రోలు ధర పెరిగిపోవడంవల్ల ఆదాయం తగ్గడంవల్ల ఈ పని చేసినట్టు అతను చెప్పాడు.

ఆ దుకాణంపై "సంచార కిల్లి దుకాణం—ఇందిరా సమాన సోషలిజం" అని బోర్డు పెట్టాడు. నేటి ఉదయం పట్టణ ప్రధాన వీధులలో ఆ దుకాణాన్ని త్రాడులో లాగుతూ అమ్ముకుంటున్నాడు.

తన దుకాణం ఎక్కువ మందిని ఆకర్షించినప్పటికి, అమ్మకాలు తక్కువగా వున్నాయని, మరొక వ్యాపారం ఆలోచించాని అతను చెప్పాడు.

ఢిల్లీలో పూజారి దారుణ హత్య

న్యూఢిల్లీ, నవంబర్ 19 — ఇక్కడ రామకృష్ణాపురంలోని బాలాజి గుడిలో అరవై సంవత్సరాల పూజారిని గుర్తు తెలియని ముగురు వ్యక్తులు గొంతు పిసికి చంపివేసినట్టు తెలుస్తున్నది.

ఆ ముగురు గుడి ఇనుప తీరువాను పగలగొట్టడానికి ప్రయత్నించారు.

పోలీసుల సమాచారంప్రకారం ముగురు అనుమానితులు ఒక కారును దొంగిలించి అందులో గుడికి వచ్చారని. మరొకరు పూజారి రాఘవాచార్య వుంటున్న గదిని ధ్వంసంచేశారని, వీరరాఘవన్ అనే వాడు పూజారిని ఇనుప కడ్డీతో కొట్టారని తెలుస్తున్నది.

ముగురు దుండగులు దొంగిలించిన కారును వదలి పారిపోయారు.

ఆరోపణలకు ప్రధాని ఖండన

న్యూఢిల్లీ, నవంబర్ 20—కాంగ్రెస్‌లో సి.బి.ఐ. లేదా కె.జి.బి.(రష్యన్ గూఢచారి శాఖ)పై వెంట్లు వొరబడినట్టు తాను ఎవరితోను అని వుండలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

ఈ విషయాన్ని శ్రీ భూపేష్‌గుప్తా గత వారం రాజ్యసభలో ప్రస్తావిస్తూ ప్రధాని తనతో ఈ మాటలు చెప్పినట్టు ఒక పత్రిక బెంగాల్ శాసనసభ్యుడు చేసిన ప్రకటనను కొన్ని పత్రికలు ప్రచురించాయని అన్నారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యులలో విభేదాలు

ఐదవ ప్రణాళిక విధానాలు, కార్యక్రమాలపై

న్యూఢిల్లీ, నవంబర్ 19— ప్రధాని ఇందిర అధ్యక్షతన ప్రణాళికా సంఘం సర్వసభ్య సమావేశం నేడిక్కడ జరిగింది. ఈ సమావేశంలో అయిదవ ప్రణాళిక విధాన పరిపుటు, ప్రణాళికా పథకాల అమలు గురించి చర్చజరిగింది.

ప్రణాళికా సంఘం ఈ అంశాలకు కడపటి స్వరూపం ఇచ్చింది.

అభిజ్ఞవర్గాల సమాచారం ప్రకారం కమిషన్ సభ్యులలో తీవ్రమైన అభిప్రాయ భేదాలు చర్చలో వ్యక్తమైనాయి. ప్రణాళిక ముసాయిదా పత్రం కేంద్ర మంత్రిమండలి చర్చకు వెళ్ళేముందు మార్పులుచేయాలని నిర్ణయమైంది.

వనరుల సమీకరణ, వేతనాలు, ఆదాయం, అదాయం అందరికి సమానంగా వుండేటట్టు చేయడానికి చర్యలు, భూసంస్కరణలు ముమ్మరం అంశాలపై చర్చ జరిగింది

ప్రణాళికా సంఘం పరిశీలనకు ప్రత్యామ్నాయ పత్రాలు ఏమీలేవని అధికార వర్గాలు పేర్కొన్నారు. అయితే, ప్లానింగ్ కమిషన్ వర్గంలో పేర్కొన్న అభివృద్ధి సాధన వ్యూహంపట్ల తీవ్రమైన సంశయాలు సభ్యులకు కలిగినట్టు తెలుస్తున్నది.

నవంబరు 15వ తేదీన ప్రణాళికా సంఘం సమావేశమై అయిదవ ప్రణాళికకు మొత్తం ప్రయిష్టేజ్, పబ్లిక్ రంగాలకు 83 వేల 410 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని అంచనావేసింది.

చెల్లింపులకు సవరించగా ఏర్పడిన వెలితి 4000 కోట్లు. విదేశాల సహాయంతో, ప్రత్యామ్నాయ ధ్రువీకరణలతో, ఎగుమతుల లక్ష్యంహెచ్చింపుతో ఈ వెలితిని భర్తీచేయడం సాధ్యమని భావించడం జరిగింది.

ప్రణాళికా పత్రాన్ని జాతీయాభివృద్ధి మండలి పరిశీలించడానికి ముందు కేంద్ర మంత్రివర్గం రెండుమూడుసార్లు సమావేశమై ప్రణాళికా ప్యూహంపై చర్చించగలదని అనుకొంటున్నారు.

7 లక్షల టన్నుల బియ్యం, ముతక ధాన్యాల సేకరణ

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 19— ఇంతవరకు బఫర్ స్టాకులకు సంబంధించిన బియ్యం ముతక ధాన్యాలను సుమారు ఏడు లక్షల టన్నుల వరకు సేకరించినట్టు వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభలో చెప్పారు. ఆహార ధాన్యాల సేకరణ కార్యక్రమం ప్రోత్సాహకరంగా సాగుతున్నట్టు అయన పేర్కొన్నాడు.

కేరళకు బియ్యం సరఫరా ఏర్పాట్లు గురించి అరగంటసేపు సభలో జరిగిన చర్చకు కేంద్ర సహాయ మంత్రి శ్రీ షిండే జవాబు చెబుతూ ఈమధ్యనుంచి పంట సంవత్సరం గలదన్నారు. దీని దృష్ట్యా దేశ ఆహార పరిస్థితి మెరుగుపడగలదని ఆశిస్తున్నామన్నారు.

హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ పరీక్షల వాయిదా

హైదరాబాదు, నవంబరు 19—ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీలో నేడు ఫైనల్ఇయర్ పరీక్షలకు నేడు వాయిదా వేశారు.

పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులు అసౌకర్యానికి పాల్పడినట్టు ఫిర్యాదు చేస్తూ ఇన్ విజిలేటర్స్ పరీక్ష హాలునుంచి వాకౌట్ చేయడంతో పరీక్షలను వాయిదావేశారు.

అగ్రహించిన విద్యార్థులు ఫర్నిచర్‌పై ధ్వంసం చేశారు.

జనుపనార మిల్లులపై అభివృద్ధి పన్ను విధింపు

రాజ్యసభలో వాణిజ్య శాఖమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 20—వ్యవసాయం, ఉత్పత్తి రంగాలలో మరింత పరిశోధన కృషి జరిపే నిమిత్తం జనుపనార మిల్లులపై అభివృద్ధి పన్ను విధించనున్నట్టు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

జనుపనార మిల్లులను జాతీయంచేయాలన్న శ్రీ భూపేష్ గుప్తా కోర్కెను అయన తిరస్కరించారు.

నాలుగు కోట్ల రూపాయలు ఆదాయం లభించగల ఈ అభివృద్ధి పన్నును జనుపనార పరిశ్రమలను ఆధునీకరణ చేయడానికి, ప్రపంచ మార్కెట్‌లో పన ఉత్పత్తులు మరింతగా అమ్మకం జరగడానికి ఉపయోగింపగలమని కూడా అయన శ్రీ కుల కర్ణి ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

జనుము ఉత్పత్తులలో మూడింట రెండు వంతులు కొనుగోలు చేసే నిమిత్తం రెండేళ్ళలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పరచనున్నట్టు కూడా అయన చెప్పారు.

అయిదవ ప్రణాళికలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలు

అయిదవ ప్రణాళికలో 400 కోట్ల రూపాయలతో రూపొందించిన గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు సహాయం చేయడానికి సంబంధించి ప్రపంచ బ్యాంకితో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయి.

ఈ విషయాన్ని నేడు లోకసభలో జల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలిపారు.

"బంగారం కంట్రోలు ఉత్తర్వు రద్దు యోచనలేదు"

నగల వాడకం, బంగారానికి గిరాకి తగ్గలేదని రెవిన్యూ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో అంగీకరించారు.

అయితే బంగారం కంట్రోలు ఉత్తర్వు రద్దు గురించి తాను హామీ ఇవ్వలేదని శ్రీ గణేష్ అన్నారు.

బంగారం పట్ల ప్రజలకుగల కోర్కెలలో మార్పు తీసుకురావడానికిగల మార్గాలలో బంగారం కంట్రోలు ఉత్తర్వు ఒకటని అయన అన్నారు. బంగారం, నగలు అమ్మే వర్తకులపై ఆంక్షలు విధించే ప్రతిపాదన పరిశీలిస్తున్నట్టు అయన చెప్పారు.

గోదావరి-కావేరి జలాలుకలిపే పథకం పరిశీలన

దక్షిణ భారతదేశంలోని గోదావరి-కావేరి నదీ జలాలను కలపడానికి సంబంధించిన పథకం ప్రణాళికా సంఘం పరిశీలనలో వున్నదని నేడు లోకసభలో శ్రీ కె. సి. పంత్ తెలిపారు.

అలాగే బ్రహ్మపుత్ర- గంగా నదులను కలిపే ప్రతిపాదన కూడా ప్రణాళికా సంఘం పరిశీలిస్తున్నదని అన్నారు.

స్వేచ్ఛా వ్యాపార మండలంగా ఢిల్లీ

ఢిల్లీని స్వేచ్ఛా వ్యాపారమండలంగాచేసే ప్రతిపాదన పరిశీలనలోవున్నట్టు రాజ్యసభలో వాణిజ్యమంత్రి శ్రీ చటోపాధ్యాయ తెలియజేశారు. అలాగే హల్దియా, డమ్‌డమ్‌లను కూడా స్వేచ్ఛా వ్యాపారమండలాలుగాచేసే ప్రతిపాదన పరిశీలనలోవుందని అయన అన్నారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖపై సభ్యుల విమర్శ

ఆర్థిక మంత్రిత్వ శాఖ విదేశాలకు ప్రతినిధివర్గాలను పంపిన సందర్భంగా అయిన ఖర్చులో వారి విమాన చార్జీలు, విదేశాలలోని భారత దౌత్య కార్యాలయాలు చేసిన ఖర్చును చేర్చనందుకు రాజ్యసభలో నేడు పలువురు సభ్యులు విమర్శించారు.

బెన్‌గురియన్ పరిస్థితి ఆందోళకరం

ఇజ్రాయిల్, నవంబర్ 19 — హృద్రోగానికి లోనైన ఇజ్రాయెల్ మాజీ ప్రధాని దేవిడ్ బెన్-గురియన్ పరిస్థితి నేడు ఆందోళనకరంగా వున్నట్టు అనుపత్రి అధికారులు చెప్పారు.

రాష్ట్ర సంగ్రహ వార్తలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 20— అనుబంధ కళాశాలల అధ్యాపకులకు కూడా సవరించిన పెన్షన్ స్కీమును అమలుపరచాలని శాసనమండలి సభ్యుడు శ్రీ పి. కుమంగరావు నేడొక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థలు, ప్రయివేట్ యాజమాన్యం క్రింద వున్న పాఠశాలల అధ్యాపకులకు ఈ స్కీము వర్తింపచేసినందుకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లల ఆర్ట్స్ క్లబ్

గిరిజనులు, గిరిజనేతరుల పిల్లలలో చిత్రకళకు సంబంధించిన "సింబల్స్" విషయంలో తెలివితేటలలో అంతరాల గురించి తెలుసుకునేందుకు, వీరిలో అభిలాష గురించి తెలుసుకునేందుకు చైల్డ్ ఆర్ట్స్ క్లబ్‌వారు లక్ష రూపాయల వ్యయంతో ఒక పథకం రూపొందించారు. కళద్వారా గిరిజన, గిరిజనేతర బాలబాలికల అభివృద్ధిని జాగ్రత్తగా పరిశీలన జరపడం ఈ పథకం లక్ష్యం.

ఈ విషయాన్ని క్లబ్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎల్. ఎన్. దాష్టీ పత్రికలవారికి చెప్పారు.

ప్రయోగ ప్రాతిపదికపై ప్రస్తుతం 120 మంది పిల్లలను (60 మంది పైదాన ప్రాంతాల నుంచి, 60 మందిని ఏజెన్సీప్రాంతాల నుంచి) శ్రీకాకుళం జిల్లానుంచి నెలకట్ట చేస్తారు.

ఈ ప్రయోగానికి ఉస్మానియా యూనివర్శిటీ సైకాలజీ రీడర్ డాక్టర్ ఎస్. యాదగిరిరెడ్డి పర్యవేక్షకుడుగా వుంటారు.

హత్యానేరం మోపబడిన ఏడు మంది విడుదల

న్యాయమూర్తులు శ్రీయుతులు అవుల సాంబశివరావు, రామచంద్రరాజు వున్న హైకోర్టు డివిజన్‌బెంచ్ గిన్న శ్రీ ఈగతి బోరయ్య, మరి లొమ్మండుగురు పెట్టబడిన క్రిమినల్ అప్పీలును అనుమతించారు. 1971సెప్టెంబర్ 20న మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూరం తాలూకాకు చెందిన అన్నారం గ్రామంలో ఈడిగ ఎనమయ్య అనుచరులనిహత్యగావించారని ఈ పదిమందిపైన ఆరోపించడం జరిగింది.

ఇప్పుడు నిందితులను విడుదలచేసింది.

రాష్ట్ర రాజకీయ పరిస్థితి

శ్రీ యాదవ్‌తో శ్రీ పిడతల రంగారెడ్డి చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 19— ఆంధ్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి నేడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గురించి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌తో చర్చించారు.

శ్రీ రెడ్డి నిన్న కేంద్ర జరిగేషన్ శాఖ శ్రీ కె. పి. పంత్‌తో కూడా చర్చలు జరిపారు.

ప్రధానితో బ్రహ్మానందరెడ్డి చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 19 ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం హైదరాబాద్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

అయన ఒకటి, రెండు రోజులలో ప్రధాని శ్రీ రాష్ట్ర నాయకత్వం సమస్య గురించి రాజకీయ పరిస్థితిపై తన అంచనాను తెలియజేస్తారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్రత కోరేవారికే నాయకత్వం

ప్రవాసాంధ్ర సంఘ ప్రముఖుని సూచన

హైదరాబాద్, నవంబర్ 19— ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రతను రాజకీయ పక్షాన్ని పథకాన్ని కాపాడుటకు పట్టుపట్టే వారికే రాష్ట్ర నాయకత్వం ఇవ్వాలని అఖిల భారతీయ ప్రవాసాంధ్ర సంఘ మండలి (బీహార్ మండలం) ఉపాధ్యక్షుడు శ్రీ స్వామి మధుసూదన సరస్వతీహార్యా నేడు ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తలలో ప్రజాకర్షణ వుంటే విధంగా కాంగ్రెస్ సంస్థను పునర్నిర్మాణం చేయాలని అయన కోరారు. రాష్ట్ర పునఃసంస్కరణల అమలు, ఆర్థికాభివృద్ధికి ప్రధాన మంత్రి శ్రద్ధ తీసుకోవాలని అయన సూచించారు.

ఈజిప్టు, ఇజ్రాయెల్ అధికారుల సమావేశం

ఇల్‌అవీవ్, నవంబర్ 19 — పశ్చిమ సీనాయి కాల్వల విరమణ ఒప్పందాన్ని పటిష్టంగా అమలు జరపడం గురించి చర్చించడానికి ఇజ్రాయెల్, ఈజిప్ట్ అధికారులు నేడు సమావేశమయ్యారు.

కయిరో-సూయెజ్ రోడ్డుపై 101 కిలోమీటర్‌లో ఈ సమావేశం జర్మన్‌రాజ్యసమితి అధ్వర్యాన జరిగింది.

రెండు కాంగ్రెసు పార్టీల విలీనం సమస్య

శ్రీ కామరాజ్, శ్రీమతి గాంధి చర్చలలో ప్రస్తావనకు రాలేదట

న్యూఢిల్లీ, నవంబర్ 19— పుదుచ్చేరిలో రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో ఉభయ కాంగ్రెసు పార్టీల మధ్య ఎన్నికల సర్దుబాట్లకు ఒప్పందం కుదిరినట్టు పాతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అశోకమెహతా నేడు ప్రకటించారు.

అయితే, శ్రీ కామరాజ్, ప్రధాని ఇందిరా గాంధి చర్చలలో రెండు కాంగ్రెసు పార్టీల విలీనం గురించి ప్రస్తావన రాలేదని అయన అన్నారు.

శ్రీ అశోకమెహతా పత్రికలవారితో మాట్లాడినప్పుడు శ్రీ కామరాజ్ కూడా అక్కడే వున్నారు. రెండు పార్టీల విలీనం సమస్య రాలేదని అయన కూడా ప్రకటించారు.

తమిళనాడులో రెండు కాంగ్రెసుపార్టీల వ్యూహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 20 — శ్రీ కామరాజ్ మాత్రమే అధికార కాంగ్రెసులో చేరాలని ప్రధాని ఇందిర భావిస్తున్నారు. అయితే రెండు కాంగ్రెసు పార్టీల మధ్య సహకారమే వుండాలిగాని విలీనం జరుగరాదని అయన అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెసు పార్టీలోకి సంస్థా కాంగ్రెసు విలీనం కావడానికి శ్రీ కామరాజ్ విముఖులుగాలేరు. అయితే, అయన మాత్రమే హామీనిస్తుంటే తాను అభ్యంతరవాదినని, పార్టీలు విలీనంచేయడంవల్ల ప్రజలు చారిచే అవకాశం వున్నట్టు సంకోచిస్తున్నారు.

అధికార కాంగ్రెసులో చేరడానికిగాను మొత్తం దేశం మీద తన పార్టీ వారంతా హెచ్చు సంఖ్యలో తనతోపాటు రావాలని శ్రీ కామరాజ్ భావిస్తున్నారు.

అసలు అఖిల భారత స్థాయిలో ఎన్టీ ఏర్పాటుకు కూడా ప్రధాన సంస్థ సమ్మతించలేదు. అయితే అటు శ్రీ కామరాజ్ బాటనే స్వాగతిస్తున్నట్టు గమనించారు.

సంస్థా కాంగ్రెసు నాయకులనే హెచ్చు మందిని చేర్చుకొనడానికి అయన సుముఖంగావున్నారు.

శ్రీ నిజలింగప్ప, శ్రీ లతల్యఘోష్ అసలు రాజకీయాలనుంచి వైదొలగారు.

అఖిలభారత కాంగ్రెసులో కలవడానికి శ్రీయుతులు వీరేంద్ర పాటిల్, జితేంద్ర చేశారు. సి. బి. గుప్త విముఖంగా వుండక పోవచ్చును.

